# తొలి వెలుగు

శుక్రవారం,
03 డిసెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## ప్రతీ మెతుకూ..రైతు భిక్షే!



ఢిల్లీ,తొలివెలుగు: రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు రాహుల్ గాంధీ.ఈ మేరకు పార్లమెంట్ గాంధీ విగ్రహం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళనకు దిగారు.తెలంగాణలో రైతులు పండించిన వరి ధాన్యాన్నివెంటనే కొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. మనం తినే ప్రతీ మెతుకు రైతు రెక్కల కష్టమేఅని ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మాస్క్ లేకుంటే.. రూ.1000

హైదరాబాద్,
తొలివెలుగు:



ఇండియాకు ఒమిక్రాన్ ముప్పు తప్పేలా లేదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.మళ్లీ ఆంక్షలు పెట్టేందుకు సిద్ధం అయింది.తెలంగాణలో మాస్క్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీచేసింది.మాస్కు లేకుంటే రూ.వెయ్యి జరిమానా విధించాలని నిర్ణయం తీసుకుంది.హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

స్వశక్తి పై నమ్మకం పోయిందా!
పీకేతో.. సారుకే ప్రమాదమా !
జాతీయ రాజకీయాల పేరుతో..!
దీదీకి కేసీఆర్‌పై విశ్వాసం లేదా!
ప్రజా వ్యతిరేకత.. పీకే ఏం చేస్తారు!



# అయిపాయె!

## పీకేతో జర్నీ..యాక్సిడెంట్ తప్పదా?

హైదరాబాద్,తొలివెలుగు: మాటల గారడీలో కేసీఆర్ ను కొట్టే వారు లేరు. ఏదైనా ఇష్యూని డైవర్ట్ చేయడంలో.. కొత్త వివాదం సృష్టించడంలో ఆయనను మించిన వారు లేరేమో. ఇన్నేళ్ల రాజకీయంలో ఎన్నోఢక్కామొక్కీలు తిన్న ఆయనకు రెండు పర్యాయాలు అధికారాన్ని కట్టబెట్టారు ప్రజలు. ముచ్చటగా మూడోసారి నెగ్గాలని కేసీఆర్ ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. కానీ..ఈసారి తన స్వశక్తిని నమ్ము కోవడం లేదాయన.మరోవ్యక్తిపై భారమంతామోపి గెలవాలని ప్రయత్నాల్లో ఉన్నారు.ఆయన ఎవరో కాదు..ప్రశాంత్ కిషోర్. టీఆర్ఎస్ పార్టీ,పీకే ఐ ప్యాక్ టీమ్ మధ్య సెటిల్ మెంట్ కుదిరినట్లు కనిపిస్తోంది.ఐ ప్యాక్

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

● మళ్లీ..స్కూల్స్

# బంద్

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

# కేసీఆర్‌కు నిరసన సెగ




మహబూబ్‌నగర్, తొలివెలుగు:
ఓవైపు వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు టీఆర్ఎస్ నేతలు ఎక్కడ కనిపిస్తే అక్కడ నిలదీస్తున్నారు.రాష్ట్రమంతా రైతులనుంచి టీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅవుతోంది.ఇటు నిరుద్యోగులు సైతం రగిలిపోతున్నారు.ఎన్నేళ్లయినా నోటిఫికేషన్ల జాడ లేకపోవడంతో మండిపడుతున్నారు.తాజాగా సీఎం కేసీఆర్ కాన్వాయ్ ని అడ్డుకునేందుకు చూశారు బీజేవైఎం కార్యకర్తలు.జోగులాంబ జిల్లా గద్వాల పర్యటనకు వెళ్లారు సీఎం కేసీఆర్.అయితే జడ్చర్ల దగ్గర

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముప్పు.. ముంచుకొచ్చిందా?

● ఒమిక్రాన్ వచ్చిందన్నవైద్యులు
● బెంగుళూరులో రెండు కేసులు




బెంగళూరు, తొలివెలుగు: భారత్‌లోకి కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఎంట్రీ ఇచ్చింది.కర్నాటకలోని బెంగళూరులో రెండు కేసులను కన్ఫామ్ చేశారు.ఈమేరకు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. 66, 46 ఏళ్ల వయసున్నవ్యక్తులకు ఒమిక్రాన్ నిర్ధారణ అయినట్లు కేంద్రవైద్యఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. వైరస్ కన్ఫామ్ అయిన ఇద్దరికీ ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. వారి ప్రైమరీ, సెకండరీ కాంటాక్టులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. భారత్‌లో కేసులు వచ్చినా భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు లవ్ అగర్వాల్.ప్రజలందరూ కోవిడ్‌జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వ్యాక్సినేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# వాయు ‘గండం’

విశాఖ, తొలివెలుగు:



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారుతోంది.శుక్రవారానికిఇది తుపానుగామారుతుందని వాతావరణశాఖ తెలిపింది.శనివారానికి క్రమంగా పెను తుపానుగా మారి పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని వివరించింది.వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ జిల్లాల్లో అతిభారీ వర్షాలుపడేఅవకాశముందని తెలిపింది. తుపానుహెచ్చరికల నేపథ్యంలో3,4తేదీల్లో ఆయా జిల్లాల్లో రైళ్లను నిలిపివేసింది రైల్వేశాఖ.అలాగే మూడు రోజులపాటు పర్యాటక ప్రాంతాలను కూడామూసివేస్తున్నట్లుఅధికారులు ప్రకటించారు.శుక్రవారం అర్ధరాత్రినుంచి తీరం వెంబడి గంటకు 45-65కిలోమీటర్లవేగంతో ఈదురు గాలులు వీస్తాయని విపత్తుల శాఖ కమిషనర్ కె.కన్న బాబు తెలిపారు. అలాగే శనివారం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎన్జీటీ భారీ జరిమానా



ఢిల్లీ, తొలివెలుగు:
ఏపీ ప్రభుత్వానికి భారీ షాక్ తగిలింది.నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ పెద్ద మొత్తంలో జరిమానాలు వేసింది.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పర్యావరణ అనుమతల ఉల్లంఘనకు సంబం

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

పెద్దల సభలో..

# ఇదేం తీరు!



ఢిల్లీ, తొలివెలుగు:
రాజ్యసభలో నాలుగోరోజు కూడా వాయిదాల సీన్ కనిపిస్తోంది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది. 12 మంది ఎంపీల సస్పెన్షన్ పై విపక్ష సభ్యులు ఆందోళనలు కొనసాగించారు. చైర్మన్ వెంకయ్య ఎంత చెప్పినా వారు వినలేదు. పోడియం దగ్గరకు రావొద్దని..సీట్లలో కూర్చోవాలని చెప్పారు.అయినా సభ్యులు వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు.దీంతో సభను 12 గంటల వరకు వాయిదా వేశారు వెంకయ్య.అంతకుముందు.. 12మంది

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రెండ్రోజులు నో ట్రైన్స్

విశాఖ, తొలివెలుగు: రెండు రోజుల పాటు దక్షిణ మధ్య రైల్వే రైళ్ల రాకపోకలను నిలిపివేస్తేన్నట్టు రైల్వే శాఖ వెల్లడించింది. అండమాన్ వద్ద బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి తుపానుగా మారడంతో రైలు సర్వీసులను బంద్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,ఉభయ గోదావరి జిల్లాలతో పాటు.. దక్షిణ ఒడిశాలో కూడా భారీ నుంచి అతి భారీవర్షాలు ముప్పు ఉ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఓడినందుకు కాదు..!

ఢిల్లీ,తొలివెలుగు:ధాన్యంకొనుగోళ్ల విషయంలోతెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు టీఆర్ఎస్ ఎంపీలు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన నేతలు..కేంద్రమంత్రులు పీయూష్,కిషన్ రెడ్డి చెరో మాట మాట్లాడుతున్నారని..స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం బాయిల్డ్ రైస్ అనే పదాన్ని తొలగించాలన్నారు.తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఖరీఫ్,రబీలోని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చర్చ్ ట్రస్ట్ దే..సంచలన తీర్పు

హైదరాబాద్,తొలివెలుగు: హెబ్రోన్‌చర్చ్ వివాదం ఒకొలిక్కి వచ్చింది. సొసైటీ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదు.చర్చ్ ట్రస్ట్ సభ్యులకే చెందుతుందని కోర్టు సంచలన తీర్పును ప్రకటించింది. హెబ్రోన్ చర్చ్‌విషయంలో సొసైటీ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదంటూ.. ఏడు సంవత్సరాల క్రితం ట్రస్ట్ సభ్యులు కోర్టును ఆశ్రయించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఒమిక్రాన్ దూసుకొస్తోంది.. జాగ్రత్త!

హైదరాబాద్, తొలివెలుగు:





కరోనా కొత్త వేరియంట్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు.డెల్టా వైరస్ కన్నాఒమిక్రాన్ ప్రమాదకరమని తెలిపారు.ఈ కొత్త వేరియంట్ ఏ క్షణం లోనైనా దేశంలోకి ప్రవేశించవచ్చు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విదేశాల నుంచి వచ్చే వారు 14 రోజుల క్వారంటైన్ తర్వాత బయటకు రావాలని కోరారు.కొత్త వేరియంట్ ప్రభావం మనం తీసుకునే జాగ్రత్తల మీదఆధారపడి ఉంటుందని తెలిపారు.తగుజాగ్రత్తలు పాటించకుండా అశ్రద్ధ చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటి వరకు అసలు వ్యాక్సినేషన్ తీసుకోని వారున్నా..సెకండ్ డోస్ వేసుకోని వారున్నా..వెంటనే వ్యాక్సిన్ తీసుకోవాలనిడా.శ్రీనివాసరావు కోరారు.ఇటీవల విదేశాల నుంచి ఇండియాకు వచ్చిన వాళ్ళకి పరీక్షలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

అప్రమత్తమైన తెలంగాణ !
3 రోజుల్లో.. 24 దేశాలకు వ్యాప్తి
దూకుడుమీదున్నకొత్త వేరియంట్
డెల్టా కంటే ఆరురెట్లు వేగవంతమైంది
రెండు డోసులూ తీసుకోవాలన్న ప్రభుత్వం

## 2700 కోట్లనష్టం?

ఢిల్లీ, తొలివెలుగు:
కొత్తసాగు చట్టాలరద్దుకోసం రైతులు చేసిన ధర్నాకారణంగా భారీగా నష్టాలు వచ్చాయని ఎన్‌హెచ్ఏఐ ప్రకటన చేసింది. గతేడాది అక్టోబర్‌లో రైతు ఆందోళనలు మొదలయ్యాయి.దీంతో టోల్ ఛార్జీలువసూలుకాలేదని చెప్తోంది.పంజాబ్, హర్యానా, రాజస్థాన్ లో రైతులు హైవేలపై రాస్తా రోకోలు చేశారు.దీంతో వాహనదారులు టోల్ గేట్ వైపుకు రాకుండా రాకపోకలను దారి మళ్లించడం

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com

శుక్రవారం, 03 డిసెంబర్ 2021

## 50 మంది విదేశీయుల అరెస్ట్

రంగారెడ్డి,తొలివెలుగు:రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బండ్లగూడలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ఆపరేషన్ నిర్వహించారు. విదేశీయుల పై ప్రత్యేక నిఘా పెట్టారు పోలీసులు.మొత్తం 200 ఇండ్లలో సోదాలు నిర్వహించిన పోలీసులు 50మంది విదేశీయులను అదుపులోకి తీసుకున్నారు.వీరంతా వీసాల గడువు ముగిసినా ఇండియాలో అక్రమంగా ఉంటున్నారు.అయితే ఆసమయంలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు కొంతమంది నైజీరియన్స్.చదువు కోవడానికి ఇండియా వచ్చాము.మమ్మల్నిఎందుకుపోలీసువాహనంలోకి ఎక్కమంటున్నారు? అంటూ నిలదీశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చెడ్డీ గ్యాంగ్ వచ్చేసింది..జాగ్రత్త !

విజయవాడ,తొలివెలుగు:విజయవాడలో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్ చేసింది. నగర శివారులోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓ అపార్ట్మెంట్‌లో దోపిడికి యత్నించారు. ఐదు మంది కలిసి అర్ధరాత్రి 2గంటలు దాటాక కర్రలు,ఆయుధాలతో అపార్ట్మెంట్‌లో ప్రవేశించారు.ఇదంతా కూడా సీసీ కెమెరాల్లో రికార్డయింది.అయితే ఆ సమయంలో ఫ్లాట్ యజమాని కారిడార్‌లోని లైట్స్‌ఆన్ చేయడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు.ఈ సంగతి తెలిసిన చుట్టు పక్కల ప్రజలు భయంతో ఉలిక్కిపడుతున్నారు.ఇక అపార్ట్మెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అఖండ..థియేటర్ సీజ్!

కృష్ణా, తొలివెలుగు:ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజకీయమంతా సినీస్టార్స్ చుట్టూనే తిరుగుతోంది.తాజాగా ఏపీ ప్రభుత్వం సినిమా టికెట్ల ధరలపై సంచలన నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే టికెట్స్ విక్రయించాలని శాసనసభలో బిల్లును కూడా ప్రవేశపెట్టింది.బెనిఫిట్ షోలు కూడా వేయకూడదని ఆదేశాలు జారీ చేసింది.గురువారం నందమూరి బాలకృష్ణ అఖండ చిత్రం రిలీజ్ అయింది. చాలాచోట్ల ఈ సినిమా బెనిఫిట్ షోలు పడ్డాయి. అయితే కృష్ణా జిల్లా మైలవరంలో ఉదయం ఎనిమిది గంటలకు అఖండ బెనిఫిట్ షోను సంఘమిత్ర థియేటర్‌లో వేశారు.విషయం తెలుసుకున్న అధికారులు థియేటర్‌ను సీజ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వరద బాధితులకు అండగా...!

హైదరాబాద్,తొలివెలుగు: ఆంధ్రప్రదేశ్ వరద బాధితుల కోసం... సినీస్టార్స్ ముందుకు వచ్చారు.మొదట యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన వంతు గా 25 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు.ఆ తరువాత మహేష్ బాబు,చిరంజీవి కూడా ప్రకటించారు.అయితే తాజాగా అల్లు అర్జున్ తన వంతు సహాయం ప్రకటించారు. ఆంధ్రాలో వచ్చిన భారీ వరదల కారణంగా ప్రజలు కష్టాల పాలవ్వడం తన మనసుని కలచి వేసిందని,వాళ్లకు తన తరపున సహాయం అందించడానికి ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కి 25లక్షలు విరాళంగా ఇస్తున్నట్టుగా ప్రకటించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 24 గంటల్లో 477 మంది మృతి

ఢిల్లీ,తొలివెలుగు: ఇండియాలో మళ్ళీ కరోనా కేసులు పెరిగాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా9,765 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.మరోవైపు కరోనా కారణంగా 477 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే గడిచిన 24 గంటల్లో 8,548 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నారు.తాజా గణాంకాల ప్రకారం దేశంలో ఈమహమ్మారి నుంచి కోలుకున్న వారి సంఖ్య 3,40,37,054కి చేరింది. మరోవైపు మొత్తం మృతుల సంఖ్య 4,69,724కి పెరిగింది. ఇదిలా ఉండగా ఇప్పటివరకు మొత్తం 1,24,96,19,515 మంది హొకరోనా వ్యాక్సిన్ తీసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ట్రూ అప్ కాదు.. డౌన్ చేయాలి

అమరావతి,తొలివెలుగు: విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల రూపాయలు ఆదా చేశామని చెబుతున్న ప్రభుత్వం ట్రూ అప్ కాకుండా ట్రూ డౌన్ చేసి విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు సీపీఎం నేత బాబూరావు.2014నుండి 19 వరకు వినియోగించుకున్న విద్యుత్ పై 3699 కోట్ల రూపాయలుహొట్రూ అప్ ఛార్జీల పేరుతో వసూళ్లకు విద్యుత్ నియంత్రణ మండలిగతంలో అనుమతి ఇచ్చిందన్న ఆయన..న్యాయపరమైన వివాదాలు,ఇతర కారణాలతో ఆ ఆదేశాలను మండలి రద్దు చేసిందని చెప్పారు.ఆదేశాలు రద్దు చేసినందున ట్రూ అప్ ఛార్జీల వసూళ్లను నిలిపివేయాలని,ఇప్పటికే వసూలు చేసిన ఛార్జీలను తిరిగి వినియోగదారులకు చెల్లించాలని మండలి జరిపిన ఆన్లైన్ విచారణలో సీపీఎం కోరిందని వివరించారు.సీపీఎం,వివిధ సంస్థలు, ప్రజల ఒత్తిడి మేరకు నియంత్రణ మండలి..వసూలు చేసిన ఛార్జీలను తిరిగి వినియోగదారులకు చెల్లించాలని ఆదేశించిందన్నారు బాబూరావు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎస్వీవై ఆగ్రో .. సీబీఐ కేసు!

హైదరాబాద్,తొలివెలుగు:ఎస్వీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్,నంది గ్రెయిన్ డెరివేటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై సీబీఐ కేసు నమోదు చేసింది.ఈ మేరకు కంపెనీ డైరెక్టర్లు సురేష్ కుమార్ శాస్త్రి,సజ్జల శ్రీధర్ రెడ్డి,శశిరెడ్డి పై కేసు ఫైల్ అయింది.బ్యాంక్ ఆఫ్ బరోడా ఫిర్యాదు మేరకు ఈ హొకేసు నమోదు చేసింది సీబీఐ.తప్పుడు పత్రాలతో రుణాలు పొంది ఎగవేశారని బీఓబీ ఫిర్యాదు చేసింది. ఎస్వీవై రెడ్డి సహా పలువురు మోసం చేశారని సీబీఐకి ఇచ్చిన హొఫిర్యాదులో పేర్కొంది.మొత్తం రూ.61.86 కోట్ల నష్టం కలిగిందని సీబీఐకి బ్యాంక్ ఆఫ్ బరోడా ఫిర్యాదు చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఎ"వరి" కోసం..ఎందుకీ డ్రామాలు!








ఢిల్లీ, తొలివెలుగు:
ధాన్యం కొనుగోలుపై టీఆర్ఎస్ ఎంపీలు లోక్ సభలో గొడవ చేస్తుండగా బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అడ్డుకున్నారు.వానాకాలం పంటను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడంలేదని ప్రశ్నించారు.ధాన్యం కొనే దిక్కులేకవరి కుప్పలపై పడి రైతులు ప్రాణాలు వదులుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. టీఆర్ఎస్ ఎంపీలకు దీటుగా బండి సంజయ్ నినాదాలు చేస్తూ ఆ పార్టీ సభ్యుల తీరును ఎండగట్టారు. సంజయ్ తోపాటు బీజేపీ ఎంపీ సోయం బాబూరావు సభలో లేచి నిలబడి టీఆర్ఎస్ ఎంపీల నినాదాలకు ప్రతి నినాదాలుచేశారు."ఎందుకీ డ్రామాలు? యాసంగి పంట కొనబోమని మీకెవరు చెప్పారు? రా రైస్ పక్కాగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**టీఆర్ఎస్ ఎంపీల తీరుపై ఫైర్**

**వానాకాలం పంట ఎందుకు కొనరు!**

**రైతన్నచస్తుంటే నాటకాలెందుకు!**

**సభలో పోటాపోటీ నినాదాలు**

**ఇంకెందరు రైతులను చంపుతారు!**

## పార్టీ గ్రాండ్.. కరోనా బ్యాండ్

### ఒకే చోట 182 మందికి పాజిటివ్

బెంగళూరు,తొలివెలుగు: కరోనా కొత్త వేరియంట్ ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది.కానీ ఆ భయాన్ని మరిచిపోయి కొందరు పార్టీల పేరుతో ఎక్కువ మందికి వ్యాప్తి చెందేలా చేస్తున్నారు.ఈ క్రమంలోనే కర్నాటకలోని ఓ మెడికల్ కాలేజీలో జరిగిన ఫ్రెషర్స్ డే పార్టీలో ఏకంగా 182మందికి పాజిటివ్ రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ధార్వాడ్ లోని ఎస్డీఎం మెడికల్ కాలేజీలో విద్యార్థులు ఇటీవల ఫ్రెషర్స్ డే పార్టీ నిర్వహించారు.కరోనా భయాన్ని మరిచిపోయి ఎంజాయ్ చేశారు.తీరా పార్టీలో పాల్గొన్నవారిలో 300 మందికి పరిక్షలు చేస్తే.. ఏకంగా 182 మందికి పాజిటివ్ వచ్చింది.అందులో రెండు డోసులు తీసుకున్న వాళ్లే ఎక్కువ మంది ఉండటం గమనార్హం. మొదట 66 మందకి పాజిటివ్ రాగా..తర్వాత 116 మందికి పాజిటివ్ గా నిర్ధారణ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆ టార్గెట్ కష్టమే!

శ్రీనగర్,తొలివెలుగు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ ఎంతగానో ప్రయత్నిస్తోంది.మోదీ సర్కార్ కు వ్యతిరేకమైన ప్రతీ అంశాన్ని హైలైట్ చేస్తూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తోంది. 2019 ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించగా..కాంగ్రెస్ కు 52 దక్కాయి..వచ్చే ఎన్నికల్లో ఈ లెక్కను రివర్స్ చేయాలని చూస్తోంది హస్తం పార్టీ.300 ఎంపీ సీట్లే టార్గెట్ గా అడుగులు వేస్తోంది.అయితే ఇలాంటిసమయంలో ఆపార్టీనేత గులాం నబీ ఆజాద్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.లోక్‌సభ ఎన్నికల్లో 300కు పైగా సీట్లను కాంగ్రెస్ సాధించే అవకాశాలపై సందేహం వ్యక్తం చేశారు. కాశ్మీర్ లోని పూంఛ్లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడిన ఆజాద్.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్300సీట్లుగెలుస్తుందని తానుహామీ ఇవ్వలేనన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## హైదరాబాద్‌లో ఒమిక్రాన్..?

హైదరాబాద్,తొలివెలుగు: హైదరాబాద్‌లోకొత్తవేరియంట్ ఒమిక్రాన్ లక్షణాలతో ఓమహిళకు కరోనాపాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈమె బ్రిటన్ నుంచి నగరానికి వచ్చింది.ఆమె శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్స్ కు పంపించామని చెప్పారు హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు. విదేశాల నుంచి ఇప్పటి వరకు 325 మంది రాగా అందులో ఒక్క మహిళకు పాజిటివ్ వచ్చిందని వివరించారు.పాజిటివ్ వచ్చిన మహిళను టిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లండించారు శ్రీనివాసరావు.నెగెటివ్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముందు నుయ్యి..వెనుక గొయ్యి

హైదరాబాద్,తొలివెలుగు:



రాష్ట్రంల వరిసాగు చేస్తున్న రైతుల పరిస్థితి ఇప్పుడు కుడితిలవడ్డ ఎలుకతీరు అయింది. ముందుకు వోతె నుయ్యి..ఎనకకువోతె గొయ్యి అన్నట్టైంది. యాసంగికి వరిసాగు చెయ్యొద్దని సర్కారు చెప్తుంది.అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చింది.అంతేకాదు వరిసాగు చేసే రైతులకు బ్యాంక్ లోన్లు కూడా ఇయ్యొద్దన్నట్టు తెలుస్తోంది.దీంతో లోన్ కోసం బ్యాంకులకు పోయిన రైతులకు ఎదుదెబ్బ తగులుతుంది.కొన్ని బ్యాంకులల్ల పంటల వివరాలు అడగడమే కాకుండా...ఫీల్డ్ ఆఫీసర్లను ఎంక్వైరీకి తోలుతున్న పరిస్థితి.ప్రభుత్వం వరిసాగు చెయ్యొద్దంటే వరిసాగుకు రుణం ఎట్ల ఇస్తంఅనుకుంటున్నరుఅనిబ్యాంక్ అధికారులు రైతులను ప్రశ్నిస్తున్న పరిస్థితి ఏర్పడింది. యాసంగి పంటకు ఇంకా సంబదించిన లెక్క ఇంకా తేలనే లేదు. వానాకాలంల 61.94లక్షలఎకరాలల్ల వరిసాగు చేసిన్రు రైతులు. 2020 యాసంగిల 52.78 లక్షల వరిసాగైంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రుణం.. దారుణం!

**● వందల కోట్లకు కుచ్చుటోపీ**

హైదరాబాద్, తొలివెలుగు:
దేశంలోనే అతిపెద్ద సైబర్ మోసానికి పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేశామన్నారు సీపీ స్టీఫెన్ రవీంద్ర. ఢిల్లీ ఉత్తమ్‌నగర్‌లో నకిలీఎస్బీఐ బ్యాంకుకాల్ సెంటర్‌ను ఈముఠా ఏర్పాటు చేసిందని ఈఒక్క ఏడాదిలోనే దేశ వ్యాప్తంగాఅమాయకులకు 33వేలకాల్స్‌చేశారని రవీంద్ర తెలిపారు. మీడియా ముందు ఈ ముఠాను ప్రవేశపెట్టిన ఆయన మాట్లాడుతూ...అమాయకుల వద్ద కొన్ని కోట్ల రూపాయలు ఈ ముఠా కాజేశారని అన్నారు.ఈ ముఠా పై దేశ వ్యాప్తంగా209 కేసులు ఉన్నాయన్నారు.ఎస్ బి ఐ ఏజెంట్ల నుంచి ఖాతాదారుల వివరాలు తీసుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నారని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు.ఫర్మన్ హుసేన్ ఇందులో ప్రధాన నిందితుడు అని వీరు స్పూఫింగ్ అప్లికేషన్ తయారు చేసి ఏ నంబర్ నుంచి ఫోన్ చేసినా అసలైన ఎస్‌బిఐ కస్టమర్ కేర్



నంబర్ నుంచి ఫోన్ వెళ్లేలా చేశారని అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మంత్రి విందుల్లో.. రైతు ఇబ్బందుల్లో!

**అన్నదాత ఆక్రందన పట్టదా..!**

**సివిల్ సప్లైస్ మంత్రిగారెక్కడ!**

**బెంగుళూరు రిసార్ట్‌లో కూల్‌గా..!**

**వడ్లకుప్పలపైనే రైతుల చావులు**

**క్యాంపు రాజకీయాల్లో మంత్రి చిందులు**



కరీంనగర్,తొలివెలుగు:

ఓవైపు అన్నదాత ఆక్రందనలు.. ఇంకోవైపు విందులు,చిందుల్లో గులాబీలు..వానాకాలం పంట కొనమంటే..యాసంగి పంట కోసంయుద్ధమంటోంది ప్రభుత్వం. రాష్ట్రంలో కొనుగోళ్లు ఎక్కడా సరిగ్గా జరగడం లేదు. ఏ ఊరు వెళ్లినా వడ్ల కుప్పలే..ఏ రోడ్డు చూసినా ఆరబోసిన ధాన్యమే. ఇలాంటి టైమ్ లో సివిల్ సప్లయ్ మంత్రి ఎక్కడుండాలి. అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ కొనుగోళ్లలో స్పీడ్‌పెంచాలి.కానీ.. మన మంత్రివర్యులు నాలుగైదు రోజులుగామిస్సింగ్.ఎక్కడున్నారా? అనిఆరాతీస్తే బెంగళూరు రిసార్టులో కూల్‌అవుతున్నారు.తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆరుచోట్లఅభ్యర్థులుఏకగ్రీవంగా ఎన్నికైతే.. మరో ఆరుచోట్ల పోటీ నెలకొంది. అయితే కరీంనగర్ ఎన్నిక అధికార పార్టీకి పెద్ద తలనొప్పిగా తయారైంది. జిల్లాలో రెండుస్థానాలకుఎన్నికలు జరుగుతుంటే.. టీఆర్ఎస్ నుంచి ఇద్దరు బరిలో ఉన్నారు. అనేకమంది స్వతంత్రులు నామినేషన్లు ఉపసంహరించుకున్నా.. రెబల్ అభ్యర్థి రవీందర్ సింగ్ ససేమిరా అన్నారు. దీంతో క్యాంప్ రాజకీయాలకు తెర లేచింది. మంత్రి గంగుల తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరినీ బెంగళూరు క్యాంపునకు తీసుకెళ్లారు. ఇక క్యాంప్ రాజకీయం అంటే ఎలా ఉంటుందో తెలిసిందేగా. వారుఏది అడిగినా..ఎంతఅడిగినా క్షణాల్లో జరిగిపోతుంటుంది. ప్రస్తుతం ఆ పనుల్లోనే బిజీగా ఉన్నారు గంగుల.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/